ప్రియురాల్ని ప్రేమించి
ఇల్లాలిని మరిచిన
అతడు భార్య ప్రేమని
తెలుసుకోగలిగాడా?

# అవసరం

బండారు
విమలాదేవి
కథ

సాయంత్రం. ఆరు గంటలకు అదే పనిగా మోగుతున్న కాలింగ్ బెల్ ధ్వనికి నిద్రలో త్రుళ్ళిపడిలేచిన వైదేహి ఒక్క పరుగుతో వెళ్ళి తలుపు తెరిచింది. భర్తను, భర్త పక్కనేవున్న ఆమె, తనకున్న వయస్సును కప్పి పుచ్చుకోటానికి చేసుకున్న కృత్రిమమైన ఆవిడ అలంకరణను చూసిన వైదేహికి వెగటు కలిగించి కడుపులో తిప్పినట్లు అయింది. నిద్రలో లేచివచ్చిన తన అవతారం ఎలావుందో నన్న ఊహారాంగనే గబగబా అద్దం ముందుకువెళ్ళి, చీరె సరిచేసుకుని తలను సర్దుకుంటూ వేళాపాళాలేని తన నిద్రమీద తనకే చీరాకు కల్గింది అయిష్టంగా వచ్చి డ్రాయింగ్ రూమ్‌లో కూర్చుంది వైదేహి.

అప్పటికే భర్తా, ఆమె, ఇంగ్లీషులో ఏమిటేమిటో మాట్లాడుకుంటున్నారు. కొంత అర్థం అయి కొంతకాక అద్వైత స్థితిలోవుంది వైదేహి. ఆమెను రీనాగా పరిచయంచేశాడు భర్త. అంతకుమించి ఏమీ చెప్పలేదు. "మా ఇద్దరికి కాఫీ తీసుకురా". భర్త చెప్పిన వెంటనే లేచింది. తనకు అక్కడ కూర్చోటం ఇబ్బంది గానేవుంది. బహుశా భర్తకు కూడా తను అక్కడ వుండటం ఇష్టంలేదని గమనించిన వైదేహి ఆలస్యం చేయకుండా వంటింట్లోకి వెళ్ళిపోయింది. సాధ్యమైనంత తొందరగా కాఫీ కలిపింది. నాకు ఆమె పేరు ఎందుకు. ఆమె ఎవరో తెలియాలి కాని. ఇది వైదేహి మనసులో మథన. కాఫీ చాలా బాగుందని మెచ్చుకుంది రీనా. మర్యాదకు థా చెప్పింది వైదేహి. ఇద్దరూ కాఫీ తాగిన వెంటనే బజారుకు వెళ్తామని లేచారు. వెళ్తూ వెనక్కు వచ్చిన మహీధర్ "రీనాకూడా



ద్రాత్రికి ఇప్పుడికే భోజనానికి వస్తుంది వంటచెయ్యి" చెప్పాడు భాస్కరం.

"ఏం రీనా ఏమను ఏమని మనసు రోదనపడుతుండే ఆ బాధలోనే వంట పూర్తి చేసింది వేదేహి. వాళ్ళిద్దరూ బజారునుంచి రాంగానే ముగ్గురూ కల్సి భోజనం ముగించారు. ఇంతలో కుంభవృష్టిగా వర్షం మొదలైంది.

"రీనా! ఇప్పుడు వెళ్ళటం కష్టం ఇంకొక


బెడ్‌రూమ్ వుంది అందులో పడుకో!" వెళ్ళవద్దని బలవంతం చేశాడు మహీధర్. వద్దు వద్దంటూనే రాత్రి వుండటానికి మెత్త పడ్డది రీనా. కొంతసేపటికి వర్షం తగ్గినా వెళ్ళ ఆలోచన లేని రీనా నిశ్చింతగా పరాయి ఇంట్లో ఉన్నానన్న సంగతే మర్చిపోయి అవతల బెడ్‌రూమ్‌లో పడుకుంది.

"ఈ రాత్రే ఆమె ఎవరో తెల్సుకోవాలి. ఆమె ముందు ఈమె ఎవరని అడగడం సంస్కారం అనిపించుకోదు. అడగకపోతే భర్త చెప్పేటట్లులేడు. తనే నిలదీసి అడిగి తెల్సుకోవాలన్న నిర్ణయానికి వచ్చిన వైదేహి బెడ్‌రూమ్ తలుపువేసి పడుకుంటూ... ఈ రీనా ఎవరు? మీకు ఎలా పరిచయం అయింది? ఎక్కడినుంచి వచ్చింది? వైదేహి అడిగిన ఆ మూడు ప్రశ్నల్లో ముప్పయి ప్రశ్నలు ఇమిడి వున్నాయ్ . మహీధర్ చెప్పాలంటే చాలా వివరించాలి. "ఆమె ఇక్కడవుంటే నీకేం నష్టం?" ముందు జరగబోయే దాన్ని చూచాయగా తెలియచేస్తూ అతిమామూలుగా అడిగాడు. "ఆమె మనింట్లో వుంటుందా?" ఆశ్చర్యం. అసహ్యం, బాధ నిండిన స్వరంతో అడిగింది భర్తను. "కొన్ని రోజులు మాత్రమే " చెప్పాడు. "సరే అలానే వుండనివ్వండి! కానీ ఆమె ఎవరో కొంచమయినా తెలియాలి గా నాకు!" తెలుసుకోవాలన్న పట్టుదల చాలా పెరిగి పోతున్నది వైదేహిలో. "నాకు డిగ్రీలో క్లాస్‌మేట్. పెళ్ళి చేసుకుని భర్తతో గొడవలు వచ్చి విడాకులు ఇచ్చింది. ఒక బాబు వున్నాడు. వాడిని హాస్టల్లోవుంచి చదివిస్తున్నది. నా పక్క బిల్డింగ్‌లో ఆఫీసులోకి ట్రాన్స్‌ఫర్ అయి వచ్చింది. రెండు నెలల బట్టి హోటల్లోనే వుంది. ఇల్లు దొరకగానే మనింటినుంచి వెళ్ళిపోతుంది. చాలా చః వివరాలు నీకు?" గబగబా చెప్పి విసుగ్గా అడిగాడు. "ఇకనుంచి మీ దగ్గర ఏమీ తెలుసుకుందామని ప్రయత్నించను." వళ్ళంతా కారం పూసుకున్నట్లు మండిపోతుంటే ఉక్రోషంగా చెప్పింది జవాబు వైదేహి. ఇద్దరూ కాసేపు చిటపటలాడి రెండుమంచాలకు చెరొక చివర జరిగి పడుకున్నారు. తెల్లవారి మామూలు తన టైము ప్రకారం ఆరు గంటలకు లేచింది వైదేహి. ప్రక్కమంచంమీద భర్తలేకపోతే బాత్ రూమ్‌కు వెళ్ళాడనుకుంది.

దగ్గరవేసివున్న బెడ్ రూమ్ తలుపు తెరచుకుని బయటకువచ్చింది. పక్క బెడ్ రూమ్ తలుపు తెరిచే వుండటాన యథాలాపంగా మంచాల వంక చూసింది. వైదేహికి షాక్ కొట్టినట్టు అయి వళ్ళంతా మొద్దుబారిపోయింది. తను చూస్తున్న దృశ్యం ఏమిటి? నిద్రమత్తులో తనది దృష్టి దోషం కాదుకదా! మళ్ళీ కళ్ళు తుడుచుకుని పరిశీలనగా చూసింది. కనపడేది పచ్చినిజం అయితే చూపులో లేదా ఎందుకుంటుంది. భర్త ఏకపత్నీవ్రత శ్రీరామచంద్రుడు కాదని తెలిసినా ఇంట్లో ఇలా తన భర్త పరాయి ఆడదాని పక్కలో ఈ అనుభవం ఎదురుకావడం ఇదే మొదటిసారి కాబట్టి అంత తొందరగా తనలో జీర్ణించుకో లేక పోతున్నది. పత్నీవ్రతులకు ఇలాంటి సంఘటనలు చాలా దగ్గరని [illegible] అనుభవజ్ఞులు. అలానే ఇది కాకరాలేదు మా? తన ఆలోచనను మనసు సమర్థించటం

లేదు. పదేళ్ళ కాపురం చేసిన ఏ భార్య భర్త దగ్గర కూడా ఇంత లజ్జారహితంగా ప్రవర్తించదు. వంటిమీద నూలు పోగులేకుండా వాళ్ళిద్దరూ గాఢనిద్రలో పడుకున్న తీరు చూస్తే వాళ్ళ ఎటాచ్‌మెంట్ ఇప్పటిది కాదు అనిపిస్తుంది. అలా చూస్తున్న కొద్దీ వైదేహిలో వాళ్ళమీద ద్వేషం. అసహ్యం నిండిపోతున్నది. ఇకనుంచి నా జీవిత విధానం పెనంలోంచి పొయ్యిలోకి పడ్డ చందం కాకుండా చూసుకో

వారి! కాలింగ్ బెల్ మోగటంతో గబుక్కున బెడ్ రూమ్ తలుపు మూసి బైట తలుపు తెరిచింది వైదేహి. పనమ్మాయి వచ్చి కాసేపట్లో గిన్నెలు తోమటం పూర్తిచేసింది. ఇంతలో మహీధర్, రీనా బెడ్‌రూమ్‌లోంచి ఒకరి వెంట ఒకరు బైటకొచ్చారు. వాళ్లుమటుకు ఏమీ జరగనట్లు మామూలుగానే మాట్లాడుకుంటున్నారు. చూసిన నేరానికి వైదేహి తప్పు చేసినట్లు తప్పుకు తిరుగుతున్నది. 'ఏం మనుషులు? సిగ్గులేకపోతేసరి' కసిగా మూలిగింది వైదేహి మనసు. "వైదేహీ! కాఫీ ఇస్తావా? రీనా హోటల్‌కు వెళ్ళి పోతుందట" కేకవేశాడు మహీధర్. వచ్చిన పనయిందిగా అనుకుంటూ కసితో వేడి కాఫీ నెత్తిన గుమ్మరించాలనిపించిన వైదేహి తనను తాను కంట్రోల్ చేసుకుని మాట్లాడకుండా రెండు కప్పుల కాఫీ డైనింగ్ టేబుల్‌మీద పెట్టి వెళ్ళిపోయింది. కాఫీ త్రాగి బైటనుంచే వైదేహికి గూడా చెప్పివెళ్ళిపోయింది రీనా. మౌనంగా భోజనం ముగించి ఆఫీసుకు బయలుదేరాడు మహీధర్. ఇంట్లో ఒంటరిగా వున్న వైదేహి మనసుకు ఆలోచనల తాకిడి ఎక్కువయింది. రీనారాకతో మైలపడ్డ ఆ ఇంటిని గంగ చల్లి అయినా శుద్ధి చేయాలనిపిస్తున్నది ఆమెకు. ప్రొద్దుట చూసిన ఆ దృశ్యం ఇంకా కళ్ళముందు కనబడుతూ మరీ పిచ్చెక్కిస్తున్నది. ఆమె స్థానంలో మరే ఆడది వున్నా ఈ పాటికి ఇల్లు కురుక్షేత్రంగా మార్చేది. గొడవలు, పోట్లాటలు, ఆమె మనస్తత్వానికి పూర్తి విరుద్ధం. వాటి వల్ల



ఫలితం శూన్యం అని ఆమె నమ్మకం. ఎంత దుఃఖాన్ని అయినా మనసులోనే నింపుకుని దాని తాలూకు తడి కళ్ళల్లో ఏ మాత్రం ఇతరులకు కనపడకుండావుండే గంభీరతను ఆమె సంతరించుకుంది. అయినప్పటికీ ఉదయం చూసిన ఆ సన్నివేశం ఆమె నవనాడులూ కృంగదీసింది. రీనా సాయంత్రానికల్లా హోటల్ ఖాళీ చేసి పెట్టా బేడాతో వచ్చి దిగుతుంది. ఇక ప్రతి రోజూ వీళ్ళ భాగోతం చూస్తూ భరించే శక్తి తనకు లేదనుకుంది. పరిష్కారం దొరకని వేదనలో తలపోటువచ్చి అన్నం తినాలన్న ధ్యాసకూడా లేకుండా ఉపోషంవుంది. నీరసంతో ముందు గదిలోకి వచ్చిన వైదేహికి పిల్లల దగ్గర నుంచి వచ్చిన ఉత్తరం తలుపు సందులో కనపడ్డది. ఆత్రుతతో ఉత్తరం చదువుతుంది. అందులో వార్త మనసును మరీ కలిచివేసింది. భగవంతుడు బహుశా ఈ రూపేణా నాకు మార్గం చూపాడనుకుంది. వెంటనే వెళ్ళి సూట్‌కేస్ తీసి బీరువాలో తన చీరెలన్నీ అందులో సర్దేసింది. చివరిసారిగా గబగబా వంట చేసి టేబుల్ మీద పడేసింది. బాధతో నిండిపోయిన కడుపు అన్నం పట్టే వెలితి లేదు. పక్కవాళ్ళ బాబుతో బస్ స్టాండ్‌కు ముందుగా వెళ్ళి టికెట్ తీసి వుంచమంది.

ఆఫీసునుంచి వచ్చిన మహీధర్ భార్య ప్రయాణ సన్నాహం చూసి విస్తుపోయాడు. "అర్ధాంతరంగా ఎక్కడికెళ్తున్నావు? రీనా మనింట్లో వుండటం నీకు నచ్చకపోతే ఆమె అక్కడే వుంటుంది" అన్నాడు తప్పు తెల్సుకున్నవాడిలా.

ఆమె ఎక్కడవున్నా మీ కార్యకలాపాలకు అడ్డం ఏముంటుంది?" మనసులోనే అనుకుని ... "నేను ఎవరి గురించి వెళ్ళటంలేదు. నా అవసరం ప్రస్తుతం మీకంటే పిల్లలకే ఎక్కువవుందనిపించి వాళ్ళ దగ్గరికి వెళ్తున్నాను. ఆ ఉత్తరం చూడండి! పెద్దవాడికి ఇంజనీరింగ్ ఫైనలియర్ పరీక్షలు దగ్గరకొస్తున్నాయట. రెండోవాడికి వారం రోజుల బట్టి జ్వరం తగ్గటంలేదట. మూడోవాడు కాలేజ్ మానేసి ఇంట్లో వుంటున్నాడట. ఏమి వండుకుంటున్నారో? ఎలా తింటున్నారో! అసలు ఆ జ్వరం ఏమిటో ఆ ఉత్తరం చూసినప్పటినుంచి నా మనసంతా పిల్లల దగ్గరే వుంది. బస్ టైము అవుతున్నట్లుంది'

' వైదేహి మాటలు కీలెరిగి వాతపెట్టినట్లున్నాయ్ మహీధర్‌కు. సూట్‌కేస్‌లో బైటకొచ్చి అక్కడేవున్న ఆటో ఎక్కి పోనివ్వంది బస్‌స్టాండ్‌కి. అయోమయంలో వున్న మహీధర్ జేబులో చెయ్యిపెట్టి చేతికివచ్చిన నోట్లు కదులుతున్న ఆటోలో భార్య వళ్ళో పెట్టాడు. ఎంతని చూడకుండా హేండ్ బ్యాంగ్‌లో వేసుకుంది. వైదేహి కొంచెం దూరం వెళ్ళగానే ఎదురుపడ్డ ఆటోలో మసక వెలుతురులో అందులోవుంది రీనాగా గుర్తించింది. సూట్‌కేస్‌ల్తో ఏకంగా తిష్ట వేయటానికే వెళ్తున్నదనుకుంది. ఆమె మళ్ళీ ఇంట్లో అడుగుపెట్టకముందే తను బైటపడ్డందుకు రిలీఫ్‌గా ఫీలయింది. పక్కవాళ్ళ అబ్బాయి ఇచ్చిన టికెట్టు తీసుకుని థాంక్స్ చెప్పి కదలబోతున్న బస్‌ఎక్కి కూర్చున్నది వైదేహి.

తెల్లవారు జాముకు పిల్లల దగ్గరికి చేరుకుంది. తల్లిని చూడగానే వాళ్ళ మొహాలు

సంతోషంతో నిండిపోయినాయ్ . అంతకు ముందు వైదేహి మనసు పిచ్చి పిచ్చి ఆలోచనలతో చిత్రవధ అనుభవిస్తున్నది. ఇప్పుడు వాటి ఛాయలు పూర్తిగా తుడిచేసి మనసును డైవర్ట్ చేసి పిల్లల పనుల్లో నిమగ్నమైపోయింది.

చిన్నవాడికి డాక్టర్ చెప్పినట్లు మందులు, ఆహారం శ్రద్ధగా వాడబట్టి పూర్తిగా కోలుకుని మళ్ళీ చదువుకొనసాగిస్తున్నాడు. పెద్దవాడు ఫైనలియర్ మంచి మార్కులకోసం పట్టుదలగా ఏకాగ్రతతో చదువుతున్నాడు. మూడోవాడు కాలేజ్ ఫస్ట్ రావాలని అహర్నిశలు కృషిచేస్తున్నాడు. తన బాధను బైటపెట్టుకోకుండా ముగ్గురినీ చూసి ముచ్చటపడి పోతున్నది వైదేహి. ఇప్పుడు ఆ ఇల్లు పవిత్ర దేవాలయంలా కనపడుతున్నది ఆమె కళ్ళకు.

తనుపడ్డ మనోవేదనను ఒక్కసారి కాగితం మీద పరచి భర్తకు పంపాలనిపించింది. వెంటనే ఆచరణలో పెట్టింది వైదేహి.

ప్రియమైన శ్రీవారికి,

నమస్సులు,

నేను క్షేమంగా పిల్లల దగ్గరకు వచ్చాను. వాళ్ళు శ్రద్ధగానే చదువుతున్నారు. నేను వాళ్ళ దగ్గరవుంటే మీకు భోజనం ఇబ్బంది అని బాధపడుతున్నారు. మీనాన్నగార్కి దేనికీ ఇబ్బంది లేదని, నేను దూరంగా వుంటే ప్రస్తుత పరిస్థితిలో చాలా సంతోషమని,. వాళ్ళకు ఎలా చెప్పను? ఏ మనిషయినా తన అవసరం లేని చోట వుండటం జీవితాన్ని నరకప్రాయం చేసుకోటమే అవుతుంది. ఆ నరకం అనుభవించటం నాకిష్టం లేదు. అవసరాన్ని గమనించి మసలుకుంటే ఆ మనిషి విలువ రెట్టింపవుతుంది. నేను మొదటి నుంచి మీకు అవసరానికి వాడుకోబడ్డ మనిషినే! మీ... నా... చిన్న వయసులో మీ నాన్నగారు అమ్మగారు పెద్దవాళ్ళు అయినారని వాళ్ళకు ఒకరి సహాయం వుండాలని, వాళ్ళు కడతేరేదాకా నన్ను అక్కడ వుంచారు. చిన్న వయసులో భర్తకు దూరం



## ప్రేమ పెళ్ళి!

మోహన్‌తో రేవంత్ కోపంగా చెప్పాడు "ఛీ..ఈ ఆడాళ్ళని నమ్మకూడదురా!"

"ఏమైంది!"

"నన్నెవరు ప్రేమించారో తెలియక రాణీ, సుజాతలిద్దర్నీ ప్రేమించానా! రాణీని చేసుకుంటాననుకుని సుజాత, సుజాతని చేసుకుంటాననుకుని రాణీ పొరబడి ఇద్దరూ వేరేవాళ్ళని పెళ్ళి చేసేసుకున్నార్రా...?"

"ఆ...!!"

—జి.లలిత (ఒంగోలు)

గా వుంచి అత్త మామలకు సేవచేసినందుకు జనం అంతా మెచ్చుకుంటూ నన్ను బ్రహ్మ రథం పట్టారు. దానికి నేనేమీ పొంగిపోలేదు. ఎందుకంటే మీరు మీ సరదాలు బైట తీర్చుకుంటుంటే నేను మాత్రం కోరికల కోరలలో చిక్కుకుని నా కర్తవ్యాన్ని క్రమం గా నిర్వర్తిస్తూ ఎవరితో చెప్పుకోలేని అనూహ్యమైన బాధను అనుభవించాను. ఇవి మధ్యకాలంలో ఇష్టా ఇష్టంతో ప్రమేయం లేకుండానే గడిపాను. దాని ఫలితం ఈ ముగ్గురు. వాళ్ళ బాగోగులు మావాళ్ళే బాధ్యత వహిస్తుంది అయినప్పటికీ తల్లిగా ఒక పాలు నాకే ఎక్కువ వుందేమో అనిపిస్తున్నది

అందుకే వాళ్ళ పనులు అయ్యేదాకా ఇక్కడే వుండాలన్న నిశ్చయానికి వచ్చాను. నా అవసరం మీకు ఇప్పుడప్పుడే వుండదను కుంటూ నేను మళ్ళీ వెళ్ళిపోతాననే బెంగ పిల్లల మొహాల్లో స్పష్టంగా కనపడుతున్నది. నా అవసరం లేని చోటవుండి నన్ను కోరుకునే వాళ్ళను నిర్లక్ష్యం చేయటం ఎందుకని తీసుకున్న నిర్ణయం ఇది. బహుశా నా నిర్ణయం మీకు గూడా చాలా సంతోషం గానే వుండివుంటుంది. నేను వున్నది. పిల్లల దగ్గరే కాబట్టి ఎన్ని సంవత్సరాలు అయినా బైటవాళ్ళకు ఏ అనుమానం రాదు. మీకు నాకు మనశ్శాంతిగాదా!

ఇట్లు
మీ
(మీరనుకుంటే)
వైదేహి


ఉత్తరం చదువుకున్న మహేందర్ భార్య పెద్ద ప్లాన్‌తోటే వెళ్ళినట్లు తెల్సుకుని భయపడుతున్నాడు. తను పిల్లలదగ్గర వుంటూన్న ఆమెను అనను మాత్రం ఏమి అనగలడు? భార్య ఇంట్లో లేకుండా కీనాతో వుండటం మొట్టమొదట్లో జనానికి అనుమానం వచ్చేటట్లువుందని భయపడుతున్నాడు మహేందర్. ఎవరు చేసుకున్నది వారు అనుభవించక తప్పట్లు వంటరాని కీనాతో తంటాలు పడుతూ అన్ని పనులు తనే చేస్తూ ఈ పెట్టి ఆమె మీద మోజు చాలావరకు తీరిందనే చెప్పాలి అతనికి. చేతులారా చేసుకున్న వాటినుంచి విముక్తి లభించటం కష్టం. వైదేహి తీసుకున్న నిర్ణయంతో ఏళ్ళు గడిచిపోయినాయి. మనసు నిర్మలం చేసుకుని హాయిగా జీవితం గడపాలన్న నిశ్చయంతో ఆ వీధి చివరవున్న గుళ్ళోకి ప్రతిరోజూ సాయంత్రం క్రమం తప్పకుండా వెళ్ళి అక్కడ చెప్పే పురాణం వింటూ తన చూపుల్లో భగవంతుడి రూపమే నిల్పుకుని ఎంతో ప్రశాంతత చేకూర్చుకుంది.

దగ్గరబంధువులు మధ్య మధ్య వచ్చి వచ్చి అడిగేవారు. ఇన్ని రోజులు మీ ఆయన దగ్గరకు వెళ్ళకుండా పిల్లల దగ్గరే వున్న కారణం ఏమిటని. ఎంతో సహజంగా నవ్వుతూ "అటు ఇటు కాని వయసులో పిల్లల్ని వంటరిగా వదిలేస్తే ఏ ప్రలోభాల్లో చిక్కుకుంటారోనని వారి భయం. అందుకే తను కష్టపడుతూ నన్ను వుంచారు. నిజానికి ఈ భయం ఈమెదే! కాని భర్తను సమర్థిస్తూ "వారు మధ్య మధ్య వచ్చి పోతున్నారుగా! వారు వస్తేనేమి నేను వస్తే నేంటి?" అంటూ తన సంసార విషయాలు బైటపెట్టకుండా

డిగ్నిఫైడ్‌గా జవాబు చెప్పి వాళ్ల నోళ్లు మూయించేది. మధ్యమధ్య డబ్బు కోసం తండ్రి దగ్గరికి వెళ్ళే పిల్లలకి తండ్రి నడవడి తల్లి చెప్పకుండానే అర్థం అయింది. దానితో తల్లిమీద గౌరవం, ప్రేమ, ఇంకా పెరిగిపోయినాయి. రీనా వెళ్ళిపోయిన తరువాత రెండుమూడుసార్లు మహీధర్ భార్య దగ్గరకి వచ్చి తన తప్పులు ఒప్పుకున్నాడు. కాని వైదేహి మటుకు పట్టుసడలలేదు. "గతించిన గతంలో మీ తప్పులు మీరు ఒప్పుకున్నా నేను నష్టపోయినదాన్ని ఇప్పుడు తిరిగిపొందలేను. అందుకని పిల్లల ముందు అనవసరమైన వాదోపవాదాలువద్దు"

మళ్ళీ భర్త దగ్గరకు వెళ్ళటం మనస్కరించక సౌమ్యంగానే చెప్పి పంపేది. మహీధర్ తను చేసిన పొరపాట్లను నెమరువేసుకుంటూ చింతించటం తప్ప ఏమీ చేయలేకపోయాడు. పిల్లలు పెద్దవాళ్ళు అయినారు. చదువులు పూర్తి అయి మంచి ఉద్యోగాలు వచ్చినాక . వైదేహి తను ఊహించని విధంగా ఒక సమస్యను ఎదుర్కోవలసి వచ్చింది. పెద్దవాడు ప్రవీణ్ తనకు ఎప్పటినుంచో పరిచయం వున్న కీర్తి అనే అమ్మాయితో ప్రేమాయణం సాగించి పెళ్ళిదాకా తెచ్చి తల్లి అనుమతి కోరాడు. ఇంతదాకా వచ్చిన దాన్ని తను కాదంటే దాని పర్యవసానం ఎలా వుంటుందోనన్న భయంతో ఆ అమ్మాయి వివరాలన్నీ కొడుకు ద్వారా అడిగి తెలుసుకున్న వైదేహి ముందుగా కీర్తిని ఒకసారి తనకు చూపించి ఆ అమ్మాయికి తండ్రి ఎలాగూ లేడు కనక మీరిద్దరూ గుళ్ళో దండలు మార్చుకుని వెళ్ళి సింపుల్‌గా అయిందనిపించండి అని సలహా చెప్పింది. అలానే చేసి కీర్తిని వెంటబెట్టుకుని వచ్చాడు ప్రవీణ్. "మీరిద్దరూ ఒకరికొకరు కావాలని పెళ్ళి చేసుకున్నారు. ఈ ప్రేమ కలకాలం నిలవాలి. ఎటువంటి పరిస్థితిలోనూ ఆ ప్రేమలో సూది మొన మోపినంత కూడా ఎప్పుడూ ఎవరికీ చోటు ఇవ్వకూడదు" శాసిస్తున్నట్లు అంది కొడుకుతో. తల్లి ఆవేదన అర్థం


## తొలి టాకీ చిత్రం



తొలి భారతీయ టాకీ చిత్రం 'ఆలం ఆరా' నిర్మాత, దర్శకుడు ఛాయాగ్రాహకుడు, శబ్దగ్రాహకుడు, అర్దేషీర్ యమ్.ఇరానీ, తాను తొలి శబ్ద చిత్రాన్ని నిర్మిస్తున్న విషయం. నిర్మాణం పూర్తి అయ్యే వరకు రహస్యంగానే వుంచారట! తొలుత అర్దేషీర్ 'షోబోట్' అనే ఆంగ్ల చిత్రాన్ని చూసి తాను ఓ సంవత్సరకాలం పాటు నిర్మాణ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం సంపాదించటానికి ఎన్నో కష్టాలు పడి పట్టుదలతో ఈ చిత్రాన్ని నిర్మించారు. అప్పట్లో దీనికి నలభై వేల రూపాయలు ఖర్చు అయిందట.

సి. సుబ్బుస్వామి

అయింది ప్రవీణ్ కి. అత్తారిలో దేవతామూర్తి కనబడ్డది కీర్తికి. తన తప్పులేకుండా భర్త దగ్గరికి పంపింది వెంటనే కొడుకు కోడళ్ళి. మొక్కుబడిగా వెళ్ళివచ్చారిద్దరూ. కొద్ది నెలల కల్సివున్నారు. ఇంతలో ప్రవీణ్ కు ఢిల్లీ ట్రాన్స్‌ఫర్ అయింది. తల్లినికూడా తమతో తీసుకెళ్ళాలనుకున్నాడు ప్రవీణ్ ఒకనాటి మధ్యాహ్నం ఉరుములేని పిడుగులా వచ్చింది ఒక వార్త. మహీధర్‌కు సీరియస్‌గావుంది హాస్పిటల్‌లో ఉన్నాడని తెలియజేశారు ఆఫీసువాళ్ళు. తెలియగానే ముగ్గురు కొడుకులు వెళ్ళి అక్కడ వైద్య సౌకర్యం సరిగా లేదని తం ఊరు తీసుకొచ్చి హాస్పిటల్‌లో జాయిన్ చేశారు. మహీధర్ జబ్బేమిటో అంతుపట్టక ఎన్నెన్నో పరీక్షలు చేశారు. మనిషిబాగా క్షీణించిపోయాడు. డాక్టర్స్ ఏవేవో ఆపరేషన్స్ చేయాలంటున్నారు. కొడుకులు ఎంత డబ్బయినా పెట్టి తండ్రి దగ్గర మనిషిని పెడతామని తల్లిని వెళ్ళవద్దంటున్నారు. అక్కడికీ బాగుండదని రెండుసార్లు వెళ్ళి భర్తను చూసి వచ్చింది వైదేహి. భగవంతుడే పరీక్షా సమయం కల్పించాడేమో ఆమెకు అనిపిస్తున్నది. ఇప్పుడు మహీధర్‌కు భార్య తన దగ్గర వుండాలన్న కోరిక బలంగావున్నప్పటికీ అది జరగని పని అనుకుని నిరాశ చెందాడు. మనసు బాగుండని వైదేహి గుడికి వెళ్ళి అక్కడా వుండలేక ఇంటికి వచ్చి వరండా మెట్లు ఎక్కుతూ కొడుకు కోడలు తనను గురించి మాట్లాడుకున్న మాటలువిన్నది. కోడలు మామగార్కి అలా వుంటే అత్తగారిని ఎలా తీసుకెళ్తాం మనమే వెళ్దాం అంటున్నది. అది ఇష్టంలేని ప్రవీణ్ భార్యను తిడుతున్నాడు. ఆ మాటలు విన్న వైదేహి బలమైన దెబ్బ తలమీద పడ్డట్లు కాసేపు దిమ్మెరపోయి ఆ తర్వాత గబగబా ఇంట్లోకి వెళ్ళి పక్క బట్టలు సంచీలో పెట్టుకొని కొడుకుతో మీ నాన్నగారి దగ్గర ఉండేమనిషిని ఈరోజునుంచి రావద్దని చెప్పండి! నేను ఇక్కడ కంటే అక్కడ వుండటమే అవసరం. మీరేమీ ఎదురు చెప్పవద్దు అంది. కొడుకు చెప్పింది విని, వైదేహిని గుమ్మంలో చూసి మహీధర్ కళ్లలో వెయ్యి బల్బుల వెల్గును నింపుకున్న అతనికి భార్య కొత్త పెళ్ళి కూతురులా కనపడ్డది.



డిజైన్: ఆర్. తారాబాలకృష్ణ (హైదరాబాద్)